క్లుప్తంగా

ప్రభుత్వ బడుల తనిఖీ



నిజామాబాద్అర్బన్: నగరంలోని ఖలీల్వాడి, ఆటోనగర్ ప్రభుత్వ బడులను గురువారం డీఈవో దుర్గాప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, బాగా చదివి మంచి మార్కులు తీసుకరావాలన్నారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

గుంజీళ్లతో జ్ఞాపకశక్తి



డిచ్పల్లి: గుంజీళ్లు తీయడంతో జ్ఞాపకశక్తి పెరుగుతుందని 'గుంజీళ్ల మాస్టారు' అండె జీవన్ రావు అన్నారు. మండల కేంద్రంలోని విద్యా హైస్కూల్లో గురువారం 'సూపర్ బ్రెయిన్ యోగా' అంశంపై ఆయన వర్క్షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుంజీళ్లు తీయించే పద్ధతి మన దేశంలో శిక్షగా భావించడం వల్ల మన పాఠశాలలో ఈ పద్ధతి కనుమరుగవుతున్న తరుణంలో, పాశ్చాత్య దేశాలలో 'సూపర్ బ్రెయిన్ యోగా' అనే ఆధునిక పేరుతో ప్రాచుర్యంలోకి వ చ్చిందన్నారు. విద్యార్థులతో 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించారు. కరస్పాండెంట్ సందీప్, డాక్టర్ అనితా శ్రీశైలం, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ వేసవి శిబిరం



తెయూ(డిచ్పల్లి): తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్–1, యూనిట్–4 ఆధ్వర్యంలో గురువారం సాంపల్లి, సాంపల్లి తండాలో వేసవి ప్రత్యేక శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ యాదగిరి హాజరై మాట్లాడారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడుతూ, క్రమశిక్షణ అలవర్చుకొని సేవా కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. గ్రామంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చేయాల్సిన కార్యక్రమాలను విద్యార్థులకు తెలిపారు. ప్రొఫెసర్ రవీందర్రెడ్డి, పున్నయ్య, శ్రీనివాస్, ప్రవంతి, స్వప్న, సురేష్, రాధిక పాల్గొన్నారు.

పన్ను వసూళ్లకు స్పెషల్డ్రైవ్



నిజామాబాద్ రూరల్: మండలంలోని 19 గ్రామాల్లో ఇంటిపన్ను వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్టు ఎంపీడీవో మల్లేష్ గురువారం తెలిపారు. మండలంలోని జీపీ కార్యదర్శులు రెండు టీమ్లుగా ఏర్పడి, ఇంటింటికీ తిరుగుతూ పన్ను వసూలు చేశారు. ఎంపీవో మధురిమ, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

అవకతవకలు బయటపడతాయనే..

మాక్లూర్: వ్యవసాయ పరపతి సంఘంలో జరిగిన నిధుల దుర్వినియోగ విషయం బయటపడుతుందనే అప్పట్లో సంఘ అధ్యక్షురాలు ఉద్దేశపూర్వకంగా కుమారుడితో సంఘం మినిట్స్లో దొంగచాటున తనను సస్పెండ్ చేసినట్టు సృష్టించి హెచ్ఆర్ పాలసీ నుంచి తొలగించారని మాక్లూర్ విండో మాజీ కార్యదర్శి విష్ణువర్ధన్ ఆరోపించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరుతో మాట్లాడారు. అప్పటి డీసీవో సింహాచలం కూడా సంఘం అధ్యక్షురాలికి అన్ని విధాలుగా సహకరించారన్నారు. తాను హెచ్ఆర్ పాలసీలోనికి వస్తే సంఘంలో జరిగిన అవకతవకలన్ని బయటపడుతాయన్న ఉద్దేశంతోనే అలా చేశారన్నారు. ప్రస్తుత డీసీవో విచారణ జరపాలని కోరారు.

చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్అర్బన్: ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా విద్యార్థులను మోసం చేసిన అక్షరా గ్రూప్ ఆఫ్ స్కూల్స్పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈమేరకు గురువారం పీడీఎస్యూ ఆధ్వర్యంలో నగరంలో నిరసన తెలిపారు. రాజేశ్వర్ మాట్లాడుతూ.. అక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పేరుతో అడ్మిషన్లు తీసుకొని బోనాఫైడ్స్ సెయింట్ థెరిస్సా స్కూల్ పేరు మీద ఇస్తున్నారన్నారు. అధికారులు పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు ప్రిన్స్, దేవిక, మనోజ్, ప్రవీణ్ ఉన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

డిచ్పల్లి/ధర్పల్లి/ఇందల్వాయి: నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ను పార్టీ అధిష్ఠానం ఇటీవల ప్రకటించింది. దీనిపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు టపాసులు పేల్చారు.

వెల్నెస్లో సౌకర్యాల లేమి!

- ఒకే హాలులో కొనసాగడంతో ఇబ్బందులు పడుతున్న రోగులు
- పట్టించుకోని అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులకు వైద్య సేవలను అందించడానికి నగరంలో వెల్నెస్ సెంటర్ను ఏర్పాటు చేసింది. కానీ సెంటర్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



వెల్నెస్ సెంటర్ బయట ఓపీ చిట్టీలను తీసుకుంటున్న రోగులు



ఒకే హాలులో సేవలను అందిస్తున్న సిబ్బంది

నిజామాబాద్నాగారం: నగరంలోని వెల్నెస్ కాస్త ఇల్నెస్గా మారుతుంది. నగర మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న ఈ సెంటర్లో రోగులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నచిన్న గదులు ఉండడంతో వైద్యులు కూర్చోవడానికి సైతం ఇబ్బందిగా ఉంటుంది. అయినా అధికారులెవరూ సెంటర్ను పట్టించుకోవడం లేదు.

ఇదీ పరిస్థితి..

వెల్నెస్ సెంటర్ గతంలో పాత కలెక్టరేట్ ఆవరణలో కొనసాగేది. అయితే కలెక్టరేట్ కూల్చివేయడంతో కొన్ని రోజులు జీజీహెచ్లోకి మార్చారు. అందులో కూడా సరైన వసతులు లేకపోవడంతో వెల్నెస్ సెంటర్ను మార్చాలని అప్పటి మంత్రి, ఎమ్మెల్సీ, కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధులకు ఉద్యోగులు, జర్నలిస్టులు విన్నవించారు. దీంతో కొన్ని నెలల క్రితం మున్సిపల్ ఆవరణలో ఖాళీగా ఉండే రెవెన్యూ విభాగానికి సంబంధించి హాల్ను వెల్నెస్ సెంటర్కు కేటాయించారు. 8 నెలలుగా ఇక్కడే కొనసాగుతుంది. ఒక్కటే హాల్ ఉండటంతో ఇందులోనే మందులు, స్టోర్, వైద్యులు, స్టాఫ్ ఉండడానికి స్థలం లేకుండా పోయింది. ఇరుకుగా చిన్న టేబుల్స్, బీరువాలు, అడ్డుపెట్టుకొని నడిపిస్తున్నారు.

ఆరు బయట నుంచే..

వెల్నెస్లో సరైనా స్థలం లేకపోవడంతో ఆరు బయట నుంచే ఓపీ సేవలు అందిస్తున్నారు. ఓపీ చిట్టి తీసుకొని లోనికి వెళ్లడానికి అనుమతి ఇస్తున్నారు. రోగులు కూర్చోవడానికి పెద్దగా స్థలం లేదు. దీంతో తప్పని పరిస్థితుల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. కనీస సౌకర్యాలైనా మంచినీరు, మరుగుదొడ్లు, కూర్చోవడానికి సీట్లు కూడా లేకుండా పోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెంటర్కు మరిన్న గదులు కేటాయించి, కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



వెల్నెస్ సెంటర్ను మున్సిపాలిటీలోకి మార్చడం వల్ల రవాణా ఇబ్బందులు తొలిగాయి. కానీ సెంటర్కు సరిపడ స్థలం, కనీస సౌకర్యాలు లేకపోవడం ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా వైద్యులు కూర్చోవడానికి, స్టాఫ్కు, మందులు పెట్టడానికి స్థలం సరిపోవడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరో పెద్ద హాల్ లేకుంటే రెండు గదులను వెల్నెస్ సెంటర్కు కేటాయించి, సౌకర్యాలు కల్పించాలి.

–రాంమోహన్రావు, రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఖలీల్వాడి/మోపాల్(నిజామాబాద్రూరల్): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పదహారు కులాలకు కార్పొరేషన్లు ప్రకటించడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం నగరంలో సీఎం రేవంత్రెడ్డి చిత్రపటానికి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రీతం అధ్వర్యంలో పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ మంత్రివర్గం ఆమోదం తెలపడంపై మోపాల్ మండల రెడ్డి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే బోర్గాం(పి)లోని మోటాటిరెడ్డి సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సంఘ ప్రతినిధులు జ్ఞానేశ్వర్రెడ్డి, మధుసూదన్రెడ్డి, రమేష్రెడ్డి, నరేష్రెడ్డి, ప్రవీణ్రెడ్డి, నవీన్రెడ్డి, సంతోష్రెడ్డి, గంగారెడ్డి, గోపాల్రెడ్డి, శేఖర్రెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..

నిజామాబాద్నాగారం: పద్మశాలి కార్పొరేషన్ కోసం మంత్రివర్గం ఆమోదం తెలపడంతో గురువారం సీఎం రేవంత్రెడ్డి, సహచార మంత్రులకు, కాంగ్రెస్ నాయకులు ఇరవత్రి అనిల్కు నగర పద్మశాలి సంఘం కృతజ్ఞతలు తెలిపింది. సంఘ ప్రతినిధులు గుజ్జెటి వెంకటనర్సయ్య, ఎనుగందుల మురళి, బింగిమోహన్, దాసరి గుండయ్య, కోశాధికారి కైరంకొండ విఠల్, వేముల చక్రధర్, దేవిదాస్, భూలక్ష్మి, జయ ఉన్నారు.



నగరంలో క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో..

నిజామాబాద్ రూరల్: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుపై మండల కాంగ్రెస్ నాయకులు, మున్నూరుకాపు సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాయకులు కోర్వ రాజేంద్ర ప్రసాద్ గురువారం ఎమ్మెల్యే భూపతిరెడ్డికి, సీఎం రేవంత్రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



బోర్గాం(పి)లో మోటాటిరెడ్డి సంఘం ఆధ్వర్యంలో..



మోపాల్లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో..



మాట్లాడుతున్న పద్మశాలి సంఘ సభ్యులు


సంక్షిప్తం

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

సిరికొండ: మండల కేంద్రంతో పాటు వర్షన్తండాలో సీసీ రోడ్డు పనులను గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. బాకారం రవి, దేగాం సాయన్న, ఎర్రన్న, వెంకటేశ్వర్రెడ్డి, భాస్కర్రెడ్డి, వీడీసీ చైర్మన్ సంతోష్, రమేష్, దిగంబర్, ఆసిఫ్, శోభన్, సలాం, మహేష్రెడ్డి పాల్గొన్నారు.

ధర్పల్లి: మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజు గురువారం ప్రారంభించారు. చెలిమెల నర్సయ్య, మిట్టపల్లి గంగారెడ్డి, సుభాష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం



సిరికొండ: మండల కేంద్రంలోని సత్య శోధక్ పాఠశాలలో గురువారం అంతర్జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు 3.14, పై ఆకృతిలో కూర్చున్నారు. ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ జెడ్పీహెచ్ఎస్లో గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. హెచ్ఎం సంధ్యారాణి, తపస్ ప్రతినిధులు రాచర్ల గంగాధర్, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

డిచ్పల్లి: మండలంలోని మెంట్రాజ్పల్లి జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఏఆర్బీ కిడ్స్ వరల్డ్పౌండర్ అల్లుల్ల అనిల్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లను అందజేశారు. రెడ్డిపల్లి రాజలింగం, ఇస్రాయెల్, కానిస్టేబుల్ ఆనంద్, హెచ్ఎం రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నిజామాబాద్నాగారం: నగరంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం చలివేంద్రాన్ని నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. తన తాతయ్య–నానమ్మ (బెల్లాల్ మాణిక్రెడ్డి–జానకి బాయి)ల స్మారకంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. విశ్రాంత పంచాయతీరాజ్ అధికారి బెల్లాల్ వినయ్ కుమార్, నవత, పవన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సిరికొండ: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్ ఒక ప్రకటనలో కోరారు.దళితుల్లో అత్యంత వెనుకబడిన ఉపకులాల అభ్యున్నతికి పాటుపడాలని ప్రభుత్వాన్ని కోరారు.

నియామకం

సుభాష్నగర్: బీజేపీ బోధన్ పట్టణ సమన్వయ కర్తగా గోపికిషన్, రెంజల్ మండల సమన్వయ కర్తలుగా మేక సంతోష్, క్యాతం యోగేష్, బీజేవైఎం పార్లమెంట్ కోఆర్డినేటర్గా మాటూరి సుదర్శన్ నియమితులయ్యారు. ఈ నియమకాలు తక్షణమే అమలుల్లోకి వస్తాయని పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి



ఖలీల్వాడి: ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపి తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేయాలని తెలిపారు. నాయకులు వీక్కీ యాదవ్, ప్రీతం, నిహార్, ఫర్హన్, శ్రీకాంత్, నాగేంద్ర ఉన్నారు.

ఎంపీ అర్వింద్కు సన్మానం



జక్రాన్పల్లి: నిజామాబాద్ ఎంపీ అర్వింద్ను గురువారం రమేష్ గిరిజి మహారాజ్, అఖాడ కపూర్తల పరివార్ జ్యోషిర్ మఠం (బద్రినాథ్) శ్రీ బోశా గిరిజీ ఆశ్రమ్ జోథ్పూర్ రాజస్థాన్ ఆధ్వర్యంలో సన్మానించారు. రామ్రామ్ మహారాజ్ విగ్రహాలను ఇటీవల ఎంపీ ఉచితంగా పంపిణీ చేయడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు. మోహన్నాయక్ చౌహాన్ తదితరులు ఉన్నారు.

కారల్ మార్క్స్కు ఘన నివాళి

ఖలీల్వాడి: కార్మికవర్గ సిద్ధాంతకర్త, ప్రపంచ మేధావి కారల్ మార్క్స్కు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా), సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఘన నివాళులు అ ర్పించారు. గురువారం కారల్మార్క్స్ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆయా పార్టీల కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

నేటినుంచి గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ

జక్రాన్పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి శిరీషా ఒక ప్రకటనలో తెలిపారు. 15న సికింద్రాపూర్లో, 16న మాదాపూర్, 18న గన్యతండా, 19న పుప్పాలపల్లి, 20న కేశ్పల్లి, 21న పడకల్, 22న జక్రాన్పల్లి, 23న అర్గుల్,25న బ్రాహ్మణ్పల్లి, 26న తొర్లికొండ, 27న కలిగోట్, 28న కొలిప్యాక్, 29న చింతలూర్, 30న నారాయణ్పేట్, వచ్చే నెల 1న లక్ష్మాపూర్, 2న మునిపల్లి, 3న నల్లగుట్ట తండా, 4న చాంద్మియాబాగ్, 5న వివేక్నగర్ తండా, 6న మనోహరాబాద్లలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అడవుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి

మోపాల్: అడవుల సంరక్షణకు అటవీశాఖ ఉద్యోగులు చర్యలు చేపట్టాలని ఇందల్వాయి ఎఫ్ఆర్వో రవిమోహన్భట్ సూచించారు. మండలంలోని బాడ్సి, మంచిప్ప అటవీ శివారులను, చెట్లను నరికివేసిన ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెట్లు నరికివేసి అటవీభూమిని చదును చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ భూములను కబ్జా చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అటవీసిబ్బంది ఎప్పటికప్పుడు తమ ప్రాంతంలో పర్యటించాలని ఒక్క చెట్టు నరికివేతకు గురైనా శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు. సెక్షన్ ఆఫీసర్ సాయికుమార్, బీట్ ఆఫీసర్లు సునీత, ప్రవీన్, సాయికృష్ణ ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



మోపాల్: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేకాధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తుల తరుణ్కుమార్ సూచించారు. గురువారం మండలంలోని ఒడ్డెరకాలనీ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. జీపీలో చిత్తశుద్ధితో పనులు నిర్వహిస్తున్న ఎంపీడబ్ల్యూ నర్సయ్యను సన్మానించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించి లబ్ధిదారుల కోసం కల్పిస్తున్న సదుపాయాలను తెలుసుకున్నారు. మోపాల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బూత్ లెవల్ ఆఫీసర్స్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద అన్నిరకాల సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎంపీడీవో లింగం నాయక్, ఎంపీవో ఇక్బాల్, తదితరులు ఉన్నారు.

నేటి చిత్రం..



పూలాంగ్ మూలమలుపు వద్ద నిరుపయోగంగా మారిన ఫౌంటేన్

ఫౌంటేన్ను బాగు చేయరూ!

నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో ఇరువైపులా వాటర్ ఫౌంటేన్లను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాటిని పట్టించుకునేనాథుడే లేకపోవడంతో అధ్వానంగా మారాయి. చెత్తాచెదారం పేరుకుపోవడంతో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఫౌంటేన్లను వినియోగంలోకి తీసుకరావాలని ప్రజలు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఆధ్యాత్మికం..

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాల పండుగ



ధర్పల్లి: మండల కేంద్రంలో గురువారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి ఆలయ వార్షిక ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం సభ్యులు బోనాలను తీసుకొని ఊరేగింపుగా ఆలయం వద్దకు వెళ్లారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా శ్రీవారి కల్యాణం



నిజామాబాద్రూరల్: మండలంలోని అమ్రాద్ గ్రామంలో గురువారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు

స్త్రీలను గౌరవించి, పూజించే దేశం మనదే!



సమావేశంలో మాట్లాడుతున్న ధన్పాల్ సూర్యనారాయణ

- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్నాగారం: స్త్రీని గౌరవించి పూజించే ఏకైక దేశం భారత దేశం అని, ఈ దేశాన్ని భారతమాత అంటు అమ్మల చూసుకుంటామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని రాజీవ్గాంధీ ఆడిటోరియంలో గురువారం మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, మాట్లాడారు. స్త్రీ లేకపోతే ఈ సృష్టి లేదని, గమనం, జననం, సృష్టి ఉండాలంటే స్త్రీ ఉండాలన్నారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవించపడతారో అక్కడ సకల దేవతలు నిలయమై ఉంటారన్నారు. ఒకప్పుడు వంటింటికి పరిమితమైన మహిళలు ఈరోజు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారన్నారు. బీజేపీ మహిళలకు పెద్ద పీఠ వేసిందన్నారు. జెడ్పీ చైర్మన్ విఠల్రావు, మేయర్ నీతూకిరణ్, ట్రెయినీ ఐఏఎస్ కిరణ్మయి, జిల్లా సంక్షేమ అధికారి రసూల్బీ, వసుంధర, కృష్ణవేణి, జ్యోతిసిద్ధయ్య, సంపూర్ణ, మహిళా నాయకులు తదితరులున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	66,400	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	61,235		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)


	హోల్సేల్	రిటైల్		హోల్సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	40	60	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	35	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	80			

– సుభాష్నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ప్రేమలు (తెలుగు) - 1.30, 7.30, పరతులు వర్తిస్తాయి - 4.40, లంబసింగి (తెలుగు) - 10.30
స్క్రీన్-2	రజాకార్ (తెలుగు) - 10.40, యోధ (హిందీ) - 1.40, గామి (తెలుగు) - 4.30, 10.40, భీమా (తెలుగు) 7.40
స్క్రీన్-3	రజాకార్ (తెలుగు) - 1.35, 7.20, యోధ (హిందీ) - 4.35, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	యోధ (హిందీ) - 10.10, 1.10, 7.10, 10.10, పరతులు వర్తిసాయి - 4.10
స్క్రీన్-2	ప్రేమలు - 4.45, రజాకార్ (తెలుగు) - 10.20
స్క్రీన్-3	గామి (తెలుగు) - 12.25, 7.20 సైతాన్ (హిందీ) - 1.35 లంబసింగి (తెలుగు) - 4.35, బస్తర్ (ది నక్సల్ కథ) 10.30
స్క్రీన్-4	తంత్ర (తెలుగు) - 10.30 బస్తర్ (ది నక్సల్ కథ) 1.25, భీమా (తెలుగు) 4.15, సైతాన్ (హిందీ) - 7.20, 10.30
దేవి	ప్రేమలు (తెలుగు)
నటరాజ్	తంత్ర (హిందీ)
లలితామహల్	భీమా (తెలుగు)
విజయ్	రజాకార్ (తెలుగు)